నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 11 : మదర్ డెయిరీ హయత్‌నగర్, ఏయిర్ ఫీడర్, హైకోర్టు కాలనీ, ఆంధ్రకేసరినగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. మదర్‌డెయిరీ పరిధిలో క్రీడా, థీర్‌పార్కు, బాలాజీనగర్, ఎల్లారెడ్డి కాలనీ, లెక్చరర్ కాలనీ పరిసర ప్రాంతాలు, హయత్‌నగర్ పరిధిలో శ్రీనివాస కాలనీ, పద్మావతి కాలనీ, శాంతివనం టౌన్ షిప్, ప్రభుత్వ హైస్కూల్, బాగ్ హయత్‌నగర్, నీయర్ జీ స్కూల్ పరిసర ప్రాంతాలు, ఆల్ ఇండియో రెడియో పరిసర ప్రాంతాలు, హైకోర్టు కాలనీ పరిధిలో హుడాసాయినగర్, కమలానగర్, ద్వారకానగర్ పరిసర ప్రాంతాలు, ఆంధ్రకేసరినగర్ పరిధిలో ఆంధ్రకేసరినగర్, కలాలనగర్, ద్వారకామైనగర్, బృహలక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

11కేవీ సిరిపురం ఫీడర్ పరిధిలో...

సైదాబాద్: మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సిరిపురం ఫీడర్ పరిధిలో ఉ. 9 గంటల నుంచి 11వరకు, 11కేవీ దిల్‌సుఖ్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉ. 11 గంటల నుంచి మ. ఒంటి గంట వరకు, 11కేవీ మూసారాంబాగ్ ఫీడర్ పరిధిలో మ. 2: 30 గంటల నుంచి సా. 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పార్కుల అభివృద్ధికి కృషి

బడంగ్‌పేట్, జనవరి 11 : కాంక్రీట్ జంగల్‌గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉందని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆడుకుంటున్న చిన్నారులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. మంత్రిగా ఉన్నప్పుడు దూరదృష్టితో పార్కులో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు, వాకింగ్ ట్రాక్‌లాంటి వాటిని నిత్యం వందలాది మంది ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న పెద్దలు సేద తీరటానికి ఎంతో ఉపయోగపడతుందని పేర్కొన్నారు. రోజు రోజుకు రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్తులో మరింతగా పార్కును విస్తరించటానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అర్బన్ పార్కులను ప్రజల కోసం తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్లా సాధి, నాయకులు యూసుఫ్ పటేల్, కౌన్సిలర్ శంషొద్దీన్ పాల్గొన్నారు.

అర్బన్ ఫారెస్ట్ పార్కులో మైనార్టీ మహిళలతో కరచాలనం చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఘనంగా జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మహేశ్వరం, జనవరి 11: బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండల పరిధిలోని ఘట్‌పల్లిలోని కేసీఆర్ రిసార్టులో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి కేక్ కటింగ్‌చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎల్లపుడు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాండుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, ప్రధాన కార్యదర్శి మర్యాద రాఘవేందర్‌రెడ్డి, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, నర్సింహారెడ్డి శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి, వర్కల యాదగిరి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మహేశ్వరం, కందుకూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

24 కిలోల గంజాయి పట్టివేత

హయత్‌నగర్, జనవరి 11 : గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా నివారణ కోసం ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ పర్యవేక్షణలో సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్‌రావు, ఏఈఎస్ హనుమంతరావు నేతృత్వంలో హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున అబ్దుల్లాపూర్‌మెట్, రామోజీఫిల్మ్‌సిటీ దగ్గర చేపట్టిన వాహనాల తనిఖీల్లో ఎనిమిది నిందితుల వద్ద రూ.7.50 లక్షలు విలువైన 24 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ పోలీసులు మాట్లాడుతూ ఏపీ, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి వచ్చే అన్ని ప్రైవేట్, ఆర్టీసీ ఇతర వాహనాల రాకపోకలపై ముమ్మరంగా తనిఖీలు చేపట్టామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా, పలాస, రాజమండ్రి, నర్సీపట్నం, అరకు, ఒడిశాలోని మల్కాన్‌గిరి నుంచి ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలకు గంజాయిని రవాణా చేస్తున్నట్లు పట్టుబడిన నిందితులు తమ విచారణలో వెల్లడించారని పేర్కొన్నారు. గంజాయి ప్యాకెట్లను తరలించడం వల్ల రూ.10 వేల వరకు కమీషన్ వస్తున్నట్లు తెలిపారు. యువత ఇలాంటి అక్రమ కేసుల్లో చిక్కుకుని తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, ఈ లింక్‌ను అరికట్టేందుకు ఎక్సైజ్‌శాఖ నిరంతరం చర్యలు చేపట్టిందని, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో సరూర్‌నగర్ డీటీఎఫ్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు సరళ, హనుమంతు, వెంకన్న, ఎండీ పాష, హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నిందితులు, గంజాయి ప్యాకెట్లు

ఘనంగా రజతోత్సవాలు

లయోలా పాఠశాలలో రజతోత్సవాలు గురువారం రాత్రి అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గోపాల్‌రెడ్డి హాజరయ్యారు. చైర్మన్ రంగినేని వెంకట్‌రావు, డీసీపీలు సాయిశ్రీ, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

–వనస్థలిపురం, జనవరి 11

రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ చిక్కులకు చెక్

సరూర్‌నగర్ చెరువు కట్ట ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జనవరి 11 : సరూర్‌నగర్ చెరువు కట్ట నుంచి సీఎం రోడ్డులో రోడ్డు విస్తరణ ద్వారా ట్రాఫిక్ చిక్కులను తొలగించవచ్చునని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సరూర్‌నగర్ చెరువు కట్ట ప్రాంతాన్ని సీఎం రోడ్డులో ట్రాఫిక్ చిక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సరూర్‌నగర్ చెరువు కట్ట, పోస్ట్ ఆఫీస్ చౌరస్తా, గాంధీ బొమ్మ చౌరస్తా ప్రాంతాల్లో రోడ్డును విస్తరణ చేయడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించవచ్చన్నారు. అందులో భాగంగా సరూర్‌నగర్ చెరువు కట్ట బ్రిడ్జిని విస్తరణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, కందికంటి శ్రీధర్ గౌడ్, రమణారెడ్డి, యాద శంకర్, విక్కి గౌడ్, శివరాం, ప్రదీప్ , జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

బడంగ్‌పేట, జనవరి11: పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేశారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌లో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. సీఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. రూ.15వేల నగదు, ఆరు సెల్‌ఫోన్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు.

డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి

ఆర్కేపురం, జనవరి 11 : బాపునగర్, చౌడీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ తెలిపారు. సరూర్‌నగర్ డివిజన్ బాపునగర్, చౌడీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను గురువారం జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా అవసరం ఉన్న ప్రతి కాలనీలో డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కాలనీల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పాటుపడుతామని తెలిపారు.

నూతన నియామకం

మన్సూరాబాద్, జనవరి 11: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్‌గా మన్సూరాబాద్ డివిజన్ పరిధి భవానీనగర్‌కాలనీకి చెందిన విఘ్నేంద్రవర్మ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ గురువారం ఉత్తర్వులను జారీ చేసి సదరు నియామక పత్రాన్ని విఘ్నేంద్రవర్మకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేంధర్ వర్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

రాములోరి అక్షింతలు ఊరేగింపు

సైదాబాద్, జనవరి 11: అయోధ్య శ్రీరామ మందిరం ప్రతిష్టాపన నిర్మాణంలో భాగంగా అక్షింతలను సైదాబాద్ డివిజన్‌లోని సాయిరాం కాలనీలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో ఇంటింటికీ వెళ్లి శ్రీరామ చంద్రస్వామి అక్షింతలను, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు సంజీవరెడ్డి, పరమేశ్ ముదిరాజ్, కిశోర్, నవీన్, ప్రకాశ్, అనిరుధ్, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

ఆర్కేపురం, జనవరి 11 : హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు. ఆర్కేపురం డివిజన్ టెలీఫోన్ కాలనీ రోడ్ నెం.1లో ఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీమాన్ లక్ష్మీజగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీగోదా దేవి అమ్మవారికి సారె సమర్పించిన కార్యక్రమానికి రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సారె సమర్పణ సేవలో పాల్గొన్న భక్తి గోష్ఠికి త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళశాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మ, వరలక్ష్మి, పద్మనాభరావు, లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

మలక్‌పేట, జనవరి 11: మూసారాంబాగ్, పాతమలక్‌పేట డివిజన్‌లోని అప్జల్‌నగర్, సలీంనగర్ కాలనీల్లో కొనసాగుతున్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను సైట్ ఇంజినీర్ ఏడుకొండలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి పరిశీలించారు.వారు కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని, నాణ్యతలో ఎక్కడా రాజీపడవద్దని సూచించారు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత మట్టితో కట్టలు కట్టి, నీటితో నింపి 15 రోజులు తప్పకుండా క్యూరింగ్ చేయాలన్నారు. నిర్మాణ పనులను ఎప్పటికపుడు దగ్గరుండి పర్యవేక్షించాలని సైట్ ఇంజినీర్ ఏడుకొండలు, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డికి సూచించారు.

సేవా భావం అలవర్చుకోవాలి

చంపాపేట, జనవరి11: సమాజ సేవా చేయాలన్న సంకల్ప తపన కలిగిన వారు శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్‌లో సమిధలుగా రారండని శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ ఫౌండర్ భగవాన్‌జీ అన్నారు. కొంత కాలంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజు చంపాపేట డివిజన్ పరిధి గాంధీబొమ్మ రోడ్డులోని నల్ల పోచమ్మ, ఎర్ర పోచమ్మ ఆలయం ఎదురుగా ఉండే పౌరసరపరాల రేషన్ షాపు ముందు అన్నదాన వితరణ చేపడుతూ... వందలాది మందికి అన్నదానం చేస్తున్నారు. భగవాన్‌జీ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం నేటికి ఒక్కపూటైన గుప్పెడు అన్నం దొరక్క బిక్కు, బిక్కుమంటూ ఎదురు చేసే వారు ఎక్కడో ఓ చోట లేక పోలేదన్నారు. కార్యక్రమంలో రవిముదిరాజ్, సుశీల్‌కుమార్, సంతోష్‌లడ్డ, ప్రవీణ్, చింటు, శ్రీనివాస్ రాజు, దుర్గేందర్, శ్యాన్‌వాస్, సంజీవ్, అండేకర్ వెంకటేశ్, మనోహర్, పాల్గొన్నారు.

నేటి నుంచి కబడ్డీ పోటీలు

మహేశ్వరం, జనవరి : పెండ్యాలలో నేటి నుంచి 13 వరకు కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు నవభారతి యూత్ క్లబ్ నిర్వాహకులు ప్రహ్లాద్‌రెడ్డి, అయిల్ల కుమార్‌గౌడ్ తెలిపారు. ఉ.9 గంటల నుంచి సా.6 గంటల వరకు క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పెండ్యాల జడ్పీహెచ్ఎస్ స్కూల్ మైదానంలో క్రీడలను నిర్వహించనున్నటుల తెలిపారు. మొదటి బహుమతి రూ. 30 వేలు, రెండో బహుమతి రూ. 15 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు, నాల్గో బహుమతి రూ. 5 వేల చొప్పు అందజేయనున్నట్లు తెలిపారు.

సైన్స్ ఫెయిర్‌లో హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌కు ప్రథమ స్థానం

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

హయత్‌నగర్, జనవరి 11: రంగారెడ్డి జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఇందిర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం గురుకుల విద్యాపీఠ్‌లో జరిగిన ఈ పోటీల్లో శివచరణ్(వ్యవసాయ విభాగం) ప్రథమ స్థానంలో నిలువగా, భానుప్రసాద్ (కంప్యూటేషన్ థింకింగ్)కు రెండోస్థానం దక్కిందని పేర్కొన్నారు. మొత్తం 321 ప్రదర్శనల పోటీల్లో నిలువగా తమ పాఠశాలకు రెండు బహుమతులు రావడం గర్వకారణమన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతోపాటు విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

సంక్రాంతి సంబురాలు

గ్రామీణ ప్రాంత మహిళలుగా రోలులో ధాన్యం పోసి దంచుతున్న బాలికలు

భోగి మంటలను వేసి కాచుకుంటున్న విద్యార్థినులు

బహుమతులను అందజేస్తున్న ఎంపీటీసీ ఇందిరమ్మ దేవేందర్, సర్పంచ్ బాలమణి అశోక్

సైదాబాద్, జనవరి 11 : సైదాబాద్ సరస్వతీనగర్ కాలనీలోని గీతాంజలి విద్యాలయ పాఠశాలలో చిన్నారులు సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. బాల, బాలికలు రంగవల్లులు ఎంతో అందంగా ముగ్గులు వేయగా, హరిదాసు కీర్తనలు, బోగి మంటలు, గొబ్బెమ్మలు, కోళ్ల పందెలు, గంగిరెద్దుల విన్యాసాలు, పతాంగులను ఎగరేవేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దయాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ హైందవ వేడుకల్లో సౌరగమనాన్ని అనుసరిస్తూ జరుపుకునే ఏకైక పండగ సంక్రాంతి చిన్నారులకు సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్ కరణ్‌బాగ్ కాలనీలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రక రకాల రంగులతో ముగ్గులను ఎంతో అందంగా తయారుచేయగా, విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి సంక్రాంతి సంబురాలతో సందడి చేశారు. పాఠశాల కరస్పాండెంట్ శంతన్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కందుకూరు. జనవరి 11 : మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పోటీ పడి రంగురంగుల ముగ్గులను వేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భార్గవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, సర్పంచ్ పొలెమోని బాలమణి అశోక్ బహుమతులను అందజేశారు.

యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

మహేశ్వరం, జనవరి 11: యువత వివేకానందుడి అడుగు జాడల్లో నడువాలని ధర్మ జాగరణ ప్రముఖ్ నాయకులు దొడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి విష్ణువర్ధన్ సూచించారు. మహేశ్వరం మండల కేంద్రంలో స్వామి వివేకానంద 161వ జయంతి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఆయన సూక్తులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు తెలిపారు. అనంతరం గడీకోట ప్రాంగణంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందాడి శ్రీరామ్, పృథ్వీజీ, సాయి చరణ్, బిందు, రాఘవేంద్ర, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి కాంటిన్ జెంట్ లీడర్‌గా డాక్టర్ జాహెదా బేగం

హయత్‌నగర్, జనవరి 11 : ఎంఎల్ఆర్ కళాశాలలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించే జాతీయ సమైక్యతా శిబిరానికి ఉస్మానియా యూనివర్సిటీ కాంటిన్ జెంట్ లీడర్‌గా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాహేదాబేగం ఎంపికయ్యారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు రోజుల పాటు నిర్వహించే ఈ జాతీయ సమైక్యతా శిబిరానికి వివిధ కళాశాలల నుంచి ఎంపికైన ఆరుగురు విద్యార్థుల బృందానికి జాహేదా బేగం నాయకత్వం వహించనున్నారు. ఈ సందర్భంలో రెండోసారి లీడర్‌గా ఎంపికైన డాక్టర్ జాహేదాబేగంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

కందుకూరు, జనవరి : యువకులు క్రీడల్లో రాణించాలని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని ఎన్టీఆర్ తండాలో సేవాలాల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు, మెమొంటోలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలపై యువకులు ఆసక్తి చూపాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. మొదటి బహుమతి మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామానికి , కటికపల్లి గ్రామానికి రెండో బహుమతిని అందజేశారు. మ్యాన్ ఆఫ్ది సిరీస్ ఆకులమైలారం గ్రామానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, గొరిగె రాజు, కందుకూరు సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, సేవాలాల్ సేనా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘు రాంరాథోడ్, సర్పంచ్ కాకి ఇందిరమ్మ, యువకులు, క్రీడాకారులు. నిర్వాహకులు పాల్గొన్నారు.

బహుమతులను అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్

జాతీయ యువజనోత్సవాలకు శివకుమార్

మహేశ్వరం, జనవరి 11: మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించే యువజనోత్సవాలకు మండల పరిధిలోని దుబ్బచెర్ల గ్రామానికి చెందిన ముయ్యడ శివకుమార్ ఎంపికయ్యారు. గతంలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమానికి ఆయన ఎంపికయ్యారు. గ్రామాల్లో ఆయన చేసిన పనులను గుర్తించి కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ నుంచి ఆహ్వానం అందించారు.

దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి

ఎల్బీనగర్, జనవరి 11 : ఎల్బీనగర్‌జోన్‌లోని సరూర్‌నగర్ సర్కిల్‌లో ప్రజా పాలన డేటా ఎంట్రీ కార్యక్రమం పూర్తయిందని సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ అరుణకుమారి తెలిపారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని సరూర్‌నగర్ సర్కిల్‌లోని ఐదు డివిజన్ల పరిధిలో మొత్తం 39,698 దరఖాస్తులు అందాయని, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఒక్కో డివిజన్‌లో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించామని ఆమె తెలిపారు. అదే విధంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఐదు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటిలో అన్ని సమస్యలకు సంబంధించి సంబంధిత విభాగాలకు పంపామన్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగం ఫిర్యాదులను వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరామని సూచించారు.



ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయం

వైభవంగా మహా పడిపూజ

కందుకూరు. జనేవరి 11 : మండల పరిధిలోని కొత్తగూడలో అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురువారం అయ్యప్ప స్వామలు 41రోజులు పూర్తి చేసుకొని దేవాలయం ఆవరణలో పడిపూజను నిర్వహించారు. పడి పూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కచ్చన్నగారి లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌లు బొక్క మాధవరెడ్డి, రాయిచెట్టు యాదయ్య, బొక్క దీక్షిత్‌రెడ్డి, గురుసాములు సర్పంచ్ సాధ మల్లారెడ్డి, సొడపు శేఖర్‌గౌడ్, సాధ నాగేశ్వర్‌రెడ్డి. బద్రి, బొక్క సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పద్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ బొక్క సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభిషేకం చేస్తున్న గురుస్వాములు మల్లారెడ్డి, శేఖర్‌గౌడ్, నాగేశ్వర్‌రెడ్డి